CHANDKYA STRATEGIES
Political Survey & Operations

**Report for**

# Andhra Pradesh State
# Lok Sabha & Assembly Elections - 2024
# Exit Poll

Only for Media

**Submitted By**


**CHANAKYA STRATEGIES**

Political Survey & Operations

Hyderabad - India

Contact : chanikyastrategies@gmail.com
Ph: 63054 80805



**01 - 06 - 2024**

–చాణక్య ముఖేష్

## అభివృద్ధికి పట్టం కట్టబోతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. జూన్ 4వ తేదీన తుది ఫలితాలు వెలువడనున్నాయి. అయితే ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది.. ఏ పార్టీకి ఎన్ని స్థానాలు వస్తాయి... ఓటర్లను ప్రభావితం చేసిన అంశాలేమిటి... అధికార పార్టీకి ఓటర్లు మరో అవకాశం ఇస్తారా... కూటమి ప్రభావం ఎన్నికల్లో ఏ స్థాయిలో ప్రభావితం చూపుతుంది అనే అంశాలు ప్రస్తుతం కీలకంగా మారాయి.

చాణక్య స్ట్రాటజీస్ సంస్థ కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్వహించిన సర్వే రిపోర్టు.




–చాణక్య ముఖేష్

| ANDHRA PRADESH PUBLIC MOOD- 2024 ABSTRACT | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| S.NO | DISTRICT NAME | TOTAL SEATS | TDP+JSP+BJP | YSRCP | INC | OTHERS | KEEN CONTEST |
| 1 | SRIKAKULAM | 10 | 7 | 2 | 0 | 0 | 1 |
| 2 | VIJAYANAGARAM | 9 | 4 | 3 | 0 | 0 | 2 |
| 3 | VISAKAPATNAM | 15 | 11 | 2 | 0 | 0 | 2 |
| 4 | WEST GODAVARI | 15 | 12 | 2 | 0 | 0 | 1 |
| 5 | EAST GODAVARI | 19 | 15 | 3 | 0 | 0 | 1 |
| 6 | KRISHNA | 16 | 13 | 2 | 0 | 0 | 1 |
| 7 | GUNTURU | 17 | 13 | 3 | 0 | 0 | 1 |
| 8 | PRAKASAM | 12 | 8 | 3 | 0 | 0 | 1 |
| 9 | NELLURU | 10 | 7 | 2 | 0 | 0 | 1 |
| 10 | KADAPA | 10 | 2 | 4 | 0 | 0 | 4 |
| 11 | KARNULU | 14 | 6 | 6 | 0 | 0 | 2 |
| 12 | ANANTHAPURAM | 14 | 9 | 3 | 0 | 0 | 2 |
| 13 | CHITTOORU | 14 | 7 | 4 | 0 | 0 | 3 |
| | TOTAL | 175 | 114 | 39 | 0 | 0 | 22 |
| TDP+BJP+JSP----- 114 TO 125 SEATS | | | | | | | |
| YSRCP---- 39 TO 49 SEATS | | | | | | | |
| OTHERS--- 00 TO 01 SEATS | | | | | | | |

–చాణక్య ముఖేష్

Office Address: Pillar No. 1484, Near Indian Bank, Madhura Nagar Colony, Ameerpet, Hyderabad.
Contact: 6305480805

CHANAKYA STRATEGIES
Political Survey & Operations

| MOOD OF ANDHRA PRADESH | | |
|---|---|---|
| LOK SABHA ELECTIONS - 2024 | | |
| TDP+JSP+BJP-------- 17 TO 18 | | |
| YCP------- 06 TO 07 | | |
| S.NO | PARLIAMENT NAME | RESULT |
| 1 | ARAKU | YCP |
| 2 | SRIKAKULAM | KOOTAMI |
| 3 | VIZIANAGARAM | FIGHT |
| 4 | VISAKHAPATNAM | KOOTAMI |
| 5 | ANAKAPALLI | KOOTAMI |
| 6 | KAKINADA | KOOTAMI |
| 7 | AMALAPURAM | KOOTAMI |
| 8 | RAJAHMUNDRY | KOOTAMI |
| 9 | NARASAPURAM | KOOTAMI |
| 10 | ELURU | KOOTAMI |
| 11 | MACHILIPATNAM | KOOTAMI |
| 12 | VIJAYAWADA | FIGHT |
| 13 | GUNTUR | KOOTAMI |
| 14 | NARASARAOPET | KOOTAMI |
| 15 | BAPATLA | KOOTAMI |
| 16 | ONGOLE | KOOTAMI |
| 17 | NANDYAL | YCP |
| 18 | KURNOOL | KOOTAMI |
| 19 | ANANTAPUR | KOOTAMI |
| 20 | HINDUPUR | KOOTAMI |
| 21 | KADAPA | YCP |
| 22 | NELLORE | KOOTAMI |
| 23 | TIRUPATI | YCP |
| 24 | RAJAMPET | YCP |
| 25 | CHITTOOR | YCP |

–చాణక్య ముఖేష్

Office Address: Pillar No. 1484, Near Indian Bank, Madhura Nagar Colony, Ameerpet, Hyderabad.
Contact: 6305480805

ఎన్నికల్లో టీడీపీ కూటమిదే అధికారమని చాణక్య స్ట్రాటజీస్ సంస్థ సర్వే రిపోర్టు. వివిధ వర్గాల ప్రజల నుంచి సేకరించిన శాంపిల్స్, వివిధ వర్గాల ప్రజల అభిప్రాయాలను బేరీజు వేసుకుని ఏపీలో టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి అధికారంలోకి వస్తుందని సర్వే రిపోర్ట్ స్పష్టం చేస్తోంది. 120 పైగా స్థానాల్లో కూటమి గెలుపు ఖాయమని చాణక్య స్ట్రాటర్జీస్ సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది.

పోలింగ్ శాతం ఈసారి బలంగా ప్రభావితం చూపిస్తుందని ముందు నుంచి చాణక్య స్ట్రాటజీస్ సంస్థ చెబుతోంది. పోలింగ్ శాతం 85 శాతం దాటడంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున కూడా ఈసారి ఓటు వేసేందుకు ఏపీకి వచ్చారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలతో పాటు కొంతమంది ఎన్ఆర్ఐలు కూడా ఈసారి ఓటు వేసేందుకు స్వగ్రామాలకు బారులు తీరారు. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి మరో సంక్రాంతిని తలపించింది కూడా. ఈ స్థాయిలో ఓట్లు పోలవ్వడం వెనుక అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత అని తెలుస్తోంది. దాదాపు 300కు పైగా బూత్‌లలో రాత్రి 2 గంటల వరకు కూడా ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. ఇది సైలెంట్ ఓటింగ్ కావడం ప్రతిపక్షాలకు లాభం అని సర్వేలో తేలింది.

ప్రధానంగా ఎన్నికల్లో పోలింగ్ శాతం కూడా ఈసారి ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా పోలింగ్ 85 శాతం దాటడంతో టీడీపీ కూటమికి 120కు మించి స్థానాలు వచ్చే అవకాశం ఉంది. అయితే కొన్ని నియోజకవర్గాల్లో ఇరుపార్టీల మధ్య నువ్వా – నేనా అన్నట్లుగా పరిస్థితి ఉంది.

–చాణక్య ముఖేష్

## సంక్షేమ పథకాల ప్రభావం ఎంత..?

గ్రామాల్లో వైసీపీ బలంగా ఉండటానికి ప్రధాన కారణం వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాలు. ప్రధానంగా వృద్ధులు మాత్రం వైసీపీకి అనుకూలంగా ఉన్నారు. ఇందుకు ప్రధాన కారణం ఇంటికే పింఛన్లు రావడం. పైగా సరిగ్గా ఎన్నికలకు రెండు నెలల ముందు ఏప్రిల్ ఒకటవ తేదీన పింఛన్ రాకపోవడానికి తెలుగుదేశం పార్టీ నేతలే కారణమని వైసీపీ నేతలు చేసిన ప్రచారం బాగా వైరల్‌గా మారింది. ఇది వృద్ధుల ఓట్లపై బాగానే ప్రభావం చూపించింది కూడా. అయితే పింఛన్ల పంపిణీ ముసుగులో వాలంటీర్ల ద్వారా పార్టీ ప్రచారం నిర్వహిస్తున్నారు చదువుకున్న మహిళలు బయటకు వచ్చి చెప్పడం వైసీపీకి వ్యతిరేకంగా మారింది.

## 3 రాజధానుల ప్రభావం..!

ఈ ఎన్నికల్లో వైసీపీ ఓటమికి ప్రధాన కారణం ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా మార్చేశారనే అపవాదు. గత ఎన్నికల సమయంలో నేను ఇక్కడే ఇల్లు కట్టుకున్నా... రాజధానిని పూర్తి చేస్తా అంటూ జగన్ హామీ ఇచ్చారు. అలాగే ఎన్నికలకు ముందు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐదేళ్లు అయ్యింది పోలవరం పూర్తి కాలేదా... రాజధాని ఇంకా కట్టలేదా అని జగన్ చేసిన వ్యాఖ్యలు బాగా వైరల్ అయ్యాయి. ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్.. 3 రాజధానుల పేరుతో పబ్బం గడిపేశారని ఏపీ ప్రజలు బలంగా విశ్వసించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి పేరుతో విశాఖను రాజధానిగా జగన్ ప్రకటించిన తర్వాత.. విశాఖ నగరంతో పాటు జిల్లాలో భూ కబ్జాలు పెరిగిపోయాయి. సొంత పార్టీ నేతలు కూడా భూకబ్జాలపై ఆరోపణలు చేశారు. విశాఖ ఎంపీ కుటుంబం కిడ్నాప్ వ్యవహారంతో పాటు మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యలు కూడా వైసీపీకి చేటు చేశాయనే చెప్పాలి.

–చాణక్య ముఖేష్

ఇక పట్టణ ప్రాంతాల్లో టీడీపీకి అనుకూలంగా మారడానికి ప్రధాన కారణం రాష్ట్రంలో జీరో అభివృద్ధి. ఏపీలో ఐదేళ్ల పాటు ఎలాంటి అభివృద్ధి లేదని ప్రజలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఏపీలో ఎలాంటి పరిశ్రమలు లేకపోవడం వల్ల ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లామన్నారు. అందుకే పోలింగ్‌కు రెండు రోజుల ముందే హైదరాబాద్, చెన్నై, బెంగళూరు సహా ఇతర ప్రాంతాలకు చెందిన వారంతా పెద్ద ఎత్తున సొంత గ్రామాలకు వచ్చారు. వారిలో దాదాపు 80 శాతం పైగా టీడీపీ కూటమికి ఓటు వేశారు. పథకాలు అమలు చేస్తున్నప్పటికీ.. వాటిల్లో కోతలు పెట్టడంతో పాటు ధరలు విపరీతంగా పెరిగిపోయాయనేది పట్టణ ప్రాంత ఓటర్ల మాట. పథకాల అమలు కోసం అప్పులు చేస్తున్నారని.. పట్టణ ఓటర్లు వైసీపీ నేతలను బహిరంగంగానే నిలదీశారు.

సంక్షేమ పథకాలు కేవలం దిగువ మధ్య తరగతి ప్రజలను మాత్రమే ప్రభావితం చూపిస్తున్నాయి. ఈ వర్గం ఓట్లు ఎక్కువగా రూరల్ ప్రాంతంలోనే ఉన్నాయి. అందుకే ఎన్నికల్లో దిగువ మధ్యతరగతి ఓట్లు వైసీపీ అనుకూలంగా పడినట్లు తెలుస్తోంది. అయితే పేద మహిళా ఓటర్లల్లో విద్యావంతులు మాత్రం టీడీపీకి అనుకూలంగా ఉన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనపై వారు స్పష్టమైన అవగాహనతో ఉన్నారు. ఉపాధి లేకపోవడంతో తాము నిరుద్యోగులుగానే ఉన్నామంటున్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామంటూ గత ఎన్నికల్లో ఇచ్చిన మాట అమలు కాలేదని ఆరోపించారు. అలాగే టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి వస్తుందని బలంగా నమ్ముతున్నారు. అందుకే దాదాపు 90 శాతం మంది కూటమికి అనుకూలంగా ఉన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఉపాధి దొరుకుతుందని నమ్ముతున్నారు.

–చాణక్య ముఖేష్

టీడీపీ సూపర్ సిక్స్ మేనిఫెస్టోకు క్షేత్రస్థాయిలో మంచి ఫలితమే వచ్చింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామంటూ చంద్రబాబు ఇస్తున్న హామీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో టీడీపీ నేతలు విజయం సాధించారు. టీడీపీ అధికారంలోకి వస్తే జరిగే లాభం గురించి వివరించడంతో ఓటర్లు కూడా ఆకర్షితులయ్యారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రభావం...?

ఈ ఎన్నికల్లో ప్రధానంగా ప్రభావితం చూపించే అంశం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్. నీ భూమి నీ సొంతం కాదా అనేది ప్రస్తుతం ఏపీలో వినిపిస్తున్న మాట. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ఇప్పటికే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫోటోలు ఉండటాన్ని వైసీపీ నేతలు కూడా తప్పుబడుతున్నారు. దీనిపై బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. మా భూమిపై మీ హక్కు ఏమిటని నిలదీస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఇది తీవ్రంగా ప్రభావితం చూపించింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు నేను కూడా బాధితుడినే అంటూ చాలా మంది బయటకు రావడంతో భూమిపై హక్కు పోతుందనే భయం చాలామందిలో ఉంది. అదే సమయంలో పట్టాదారు పాసుపుస్తకంపై జగన్ ఫోటో ఉండటం ఏమిటని ప్రశ్నించిన టీడీపీ అధినేత చంద్రబాబు... నంద్యాల సభలో పాసు పుస్తకాన్ని చింపేశారు. ఇది ఓటర్లను, ముఖ్యంగా రైతులను బాగా ఆకర్షించింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పైనే రెండో సంతకం అని చంద్రబాబు ప్రకటించారు. ఈ హామీ రైతులను బాగా ఆకర్షించింది. రైతులు సైలెంట్‌గా టీడీపీకి ఓట్లు వేసినట్లు సర్వేలో తేలింది.

–చాణక్య ముఖేష్

## యువత ఓటు ఎటు..?

కొత్తగా ఓటు హక్కు పొందిన యువత ఈ ఎన్నికల్లో కీలకంగా మారారు. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువత వివిధ అంశాలపై లెక్కలు వేసింది. వీటిల్లో ప్రధానమైనది రాష్ట్రాభివృద్ధి అంశం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తర్వాత ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిని కొత్త ఓటర్లు అంచనా వేశారు. రాబోయే ఐదేళ్లల్లో ఏపీలో ఎవరు అధికారంలో ఉండాలనే ప్రశ్నకు అనుభవజ్ఞుడనే సమాధానం ఇచ్చారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువతుల్లో 70 శాతం మంది టీడీపీ కూటమికే అనుకూలంగా ఓటు వేశారు. యువకుల్లో మాత్రం 60 శాతం మంది కూటమికి అనుకూలం.

ఐదేళ్లల్లో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని... అలాగే ఉపాధి అవకాశాలు కూడా లేవనేది యువతలో వినిపిస్తున్న మాట. కొత్తగా పరిశ్రమలు రాకపోగా... ఉన్న పరిశ్రమలు కూడా వెళ్లిపోయాయని యువత విశ్వసిస్తోంది. ఇది వైసీపీకి వ్యతిరేకం. వీటితో పాటు నిరుద్యోగ భృతిపై యువతలో పూర్తి నమ్మకం రాలేదు. అయినా సరే.. రాష్ట్రాభివృద్ధి విషయంపై స్పష్టతతో ఉన్నారు. అభివృద్ధి వైపు అడుగులు వేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అందుకే టీడీపీ కూటమి వెంట అడుగులు వేసేందుకు యువత సిద్ధంగా ఉంది.

గత ఎన్నికల సమయంలో వైసీపీ అధినేత జగన్ ఇచ్చిన హామీలను యువత బేరీజు వేసుకుంది. ముఖ్యంగా సంపూర్ణ మద్యపాన నిషేధం, జాబ్ క్యాలెండర్ అంశం. ఇవి రెండు అమలు కాలేదు. దీంతో యువత పూర్తిగా వైసీపీ పాలనపై ఆగ్రహంతో ఉంది. ఆ ప్రభావం ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. తెల్లవారు జాము నుంచే పోలింగ్ బూత్‌ల దగ్గర ఓటర్లు బారులు తీరారు. అందులో 20 శాతం పైగా యువతే ఉన్నారు.

–చాణక్య ముఖేష్

## వ్యాపారులు, ఉద్యోగులు ఎటు వైపు...?

ప్రస్తుత ఎన్నికల్లో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారులు కీలకంగా వ్యవహరించారు. వైసీపీ ప్రభుత్వంలో జీతం కోసం ఉద్యోగులు ఎదురు చూడాల్సిన పరిస్థితి. అలాగే బకాయిలతో పాటు పీఆర్సీ, డీఏ బకాయిలు కూడా ఈ ప్రభుత్వం ఇవ్వలేదు. వీటితో పాటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై కేసులు నమోదు చేసి వేధించారు. దీంతో వైసీపీ ప్రభుత్వంపై ఉద్యోగులు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. అందుకే గతంలో ఎన్నడూ లేనంతగా... ఈసారి ఏకంగా 4 లక్షల 30 వేలకు పైగా పోస్టల్ ఓట్లు పోలయ్యాయి. పోస్టల్ ఓటు పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన వైసీపీ నేతలు ఉద్యోగులను ఓట్ల కోసం కాళ్ల వేళ్ల పడ్డారు. మంత్రి కొట్టు సత్యనారాయణ మీద ఉద్యోగులు తీవ్ర పదజాలంతో ఎదురు తిరిగారు. ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు కూడా 70 శాతం పైగానే టీడీపీకి అనుకూలంగా ఓటు వేశారు. అందుకే పోస్టల్ ఓట్ల కౌంటింగ్ సమయంలోనే ఏ పార్టీ గెలుస్తుందనే విషయం తెలిపోతుంది కూడా. దీంతో పోస్టల్ ఓట్ కౌంటింగ్ సమయంలో గొడవ చేయాలని ఇప్పటికే వైసీపీ నేతలు తమ ఏజెంట్లకు చెప్పేస్తున్నారు.

ఇక వ్యాపారస్తులు కూడా కూటమికే మా ఓటు అన్నారు. ప్రధానంగా ఇసుక ధర పెరగడం వల్ల దాని ప్రభావం అన్ని వర్గాలపై పడింది. సామాన్యుల దగ్గర మనీ రోటేషన్ ఆగిపోయింది. దీని వల్ల రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు పెరగడం కూడా వ్యాపారస్తులపై ప్రభావం చూపించాయి. రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయింది. నిర్మాణ రంగం కుదేలైంది. దీని ప్రభావం ఇతర వ్యాపారాలపై పడింది. వీటికి తోడు వ్యాపారస్తులను వైసీపీ నేతలు వేధించారని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. దీంతో వ్యాపారస్తులు కూడా 70 శాతం పైగానే టీడీపీకి అనుకూలంగా ఉన్నారు.

–చాణక్య ముఖేష్

## రైతుల ఓటు ఎటువైపు..?

రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మేలు చేశామని చెబుతున్న వైసీపీకి రైతుల్లో వ్యతిరేకత ఉన్న మాట వాస్తవం. పంట కాలువలు శుభ్రం చేయకపోవడం... రైతు భరోసా అమలులో అక్రమాలు, ఆర్బీకే సెంటర్లల్లో సౌకర్యాల లేమి, గిట్టుబాటు ధర లభించకపోవడం ప్రతికూలం. వీటన్నిటితో పాటు రైతు రుణమాఫీపై క్లారిటీ లేదు. దీంతో రైతులు కాస్త అయోమయంలో ఉన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకంపై జగన్ ఫోటో విషయంపై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. భూమి పోతుందేమో అని భయపడుతున్నారు కూడా. ఇదే సమయంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామంటూ టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చిన హామీ రైతులను బాగా ఆకట్టుకుంది. 80 శాతం మంది రైతులు టీడీపీకి అనుకూలంగా ఓటు వేసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల సాయంత్రం 6 గంటల తర్వాత కూడా రైతులు పెద్ద ఎత్తున క్యూలో ఉన్నారు.

## కూటమి పొత్తు లాభమా.. నష్టమా... ?

టీడీపీ – జనసేన – బీజేపీ మధ్య పొత్తు వల్ల కూటమికి అనుకూలం. బీజేపీకి కేటాయించిన 6 ఎంపీ స్థానాల్లో 3 చోట్ల మాత్రమే విజయం సాధిస్తుంది. అలాగే పది ఎమ్మెల్యే స్థానాల్లో 3 చోట్ల మినహా మిగిలిన చోట్ల బీజేపీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. జనసేన పార్టీకి మాత్రం 13 స్థానాలు వచ్చే అవకాశం ఉంది. 7 నియోజకవర్గాల్లో ఆ పార్టీ అభ్యర్థులు వెనుకబడ్డారు. 2 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తున్న జనసేన.. 2 చోట్ల గెలుపు ఖాయమనే మాటే సర్వేలో తేలింది.

–చాణక్య ముఖేష్

కీలకమైన కుప్పం, పిఠాపురం, హిందూపురం, మంగళగిరి నియోజకవర్గాల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ, నారా లోకేష్ స్పష్టమైన మెజారిటీతో గెలవనున్నట్లు సర్వేలో వెల్లడైంది. ఆయా నియోజకవర్గాల్లో ఓటర్లు కూటమి నేతలకు అనుకూలంగా ఉన్నారు.

సిద్ధం సభల తర్వాత జగన్ గ్రాఫ్ కొంత పెరిగిన మాట వాస్తవం. అయితే గతంలో విజయవాడలో జగన్‌పై రాయి దాడి జరిగిన తర్వాత పరిస్థితి కొంత మారింది. రాయి దాడితో వైసీపీకి వ్యతిరేకత వచ్చిందనే చెప్పాలి. గతంలో కోడికత్తి డ్రామాలాంటిదే అనే మాట ఓటర్లల్లో వినిపిస్తోంది. చిన్న రాయికే అంత పెద్ద కట్టు కడతారా అని పలుచోట్ల విమర్శలు కూడా చేస్తున్నారు.

ఇక కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేస్తున్నప్పటికీ... వారి ఓటు బ్యాంక్ కేవలం 3 శాతం లోపే. వైఎస్ షర్మిల ప్రభావం అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దగా లేదు. కానీ కడప పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం గట్టి పోటీ తప్పదు.

ప్రధాని నరేంద్ర మోదీ కూటమి అభ్యర్థుల తరపున ఏపీలో విస్తృతంగా ప్రచారం చేశారు. అయితే ఈ ప్రచారం ఎక్కువగా బీజేపీ నేతలు పోటీ చేసే నియోజకవర్గాల్లోనే సాగింది. రాజమండ్రి, అనకాపల్లి, రాజంపేటలో బహిరంగసభల్లో పాల్గొన్నారు. విజయవాడలో రోడ్ షో నిర్వహించారు. అయితే ప్రతి చోట కూడా ఎన్డీయే కూటమికి ఓటు వేయండి అని చెప్పారు తప్ప... చంద్రబాబును గెలిపించాలని ఎక్కడా చెప్పలేదు.

–చాణక్య ముఖేష్

తెలుగుదేశం పార్టీకి గత ఎన్నికల్లో 40 శాతం ఓట్లు పోలవ్వగా... ఈ ఎన్నికల్లో అది 47 శాతానికి పెరిగింది. వైసీపీకి గత ఎన్నికల్లో 50 శాతం ఓట్లు రాగా... అది ఈసారి 43 శాతానికి పడిపోయింది. కూటమి ఓటు శాతం 52 శాతానికి పెరిగినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ పగ్గాలు షర్మిల చేపట్టిన తర్వాత హస్తం పార్టీ 2 నుంచి రెండున్నర శాతం ఓట్లు సాధించింది. ఇవి ఎక్కువగా వైసీపీ ఓట్లు.

మొత్తంగా ఈ ఎన్నికల్లో తెలుగుదేశం – జనసేన – భారతీయ జనతా పార్టీ కూటమి 120 స్థానాల్లో గెలుస్తుందనేది చాణక్య స్ట్రాటజీస్ సంస్థ రిపోర్ట్.

–చాణక్య ముఖేష్

| MOOD OF ANDHRA PRADESH | | | |
|---|---|---|---|
| **ASSEMBLY ELECTIONS - 2024** | | | |
| S.NO | DISTRICT NAME | A.C NAME | RESULT |
| 1 | SRIKAKULAM | Itchapuram | KOOTAMI |
| 2 | | Palasa | KOOTAMI |
| 3 | | Tekkali | KOOTAMI |
| 4 | | Pathapatnam | KOOTAMI |
| 5 | | Palakonda(ST) | YCP |
| 6 | | Rajaam(SC) | KOOTAMI |
| 7 | | Eccherla | YCP |
| 8 | | Srikakulam | KOOTAMI |
| 9 | | Narasanna Peta | FIGHT |
| 10 | | Aamudalavalasa | KOOTAMI |
| 1 | VIJAYANAGARAM | Vizianagaram | KOOTAMI |
| 2 | | Kurupam | YCP |
| 3 | | Parvathipuram | KOOTAMI |
| 4 | | Saluru(ST) | YCP |
| 5 | | Bobbili | KOOTAMI |
| 6 | | Cheepurupalli | YCP |
| 7 | | Gajapathinagaram | FIGHT |
| 8 | | Nellimarla | FIGHT |
| 9 | | Srungavarapukota | KOOTAMI |

–చాణక్య ముఖేష్

| | | | |
|---|---|---|---|
| 1 | VISAKHA | Visakha North | FIGHT |
| 2 | | Visakha East | KOOTAMI |
| 3 | | Visakha West | KOOTAMI |
| 4 | | Visakha South | KOOTAMI |
| 5 | | Bheemili | KOOTAMI |
| 6 | | Gajuwaka | KOOTAMI |
| 7 | | Yalamanchili | KOOTAMI |
| 8 | | Chodavaram | KOOTAMI |
| 9 | | Anakapalle | KOOTAMI |
| 10 | | Payakayarao peta | KOOTAMI |
| 11 | | Narsipatnam | FIGHT |
| 12 | | Pendurthi | KOOTAMI |
| 13 | | Paaderu | YCP |
| 14 | | Araku | YCP |
| 15 | | Maadugula | KOOTAMI |
| 1 | WEST GODAVARI | Narsapuram | KOOTAMI |
| 2 | | Palakollu | KOOTAMI |
| 3 | | Bhimavaram | KOOTAMI |
| 4 | | Tanuku | KOOTAMI |
| 5 | | Taadepalligudem | KOOTAMI |
| 6 | | Kovvuru | KOOTAMI |
| 7 | | Gopalapuram | YCP |
| 8 | | Nidadhavolu | KOOTAMI |
| 9 | | Polavaram | YCP |
| 10 | | Unguturu | KOOTAMI |
| 11 | | Denduluru | FIGHT |
| 12 | | Eluru | KOOTAMI |
| 13 | | Chintalapudi | KOOTAMI |
| 14 | | Aachanta | FIGHT |
| 15 | | Undi | KOOTAMI |

–చాణక్య ముఖేష్

| | | | |
|---|---|---|---|
| 1 | EAST GODAVARI | Prathipadu | KOOTAMI |
| 2 | | Pithapuram | KOOTAMI |
| 3 | | Kakinada Rural | KOOTAMI |
| 4 | | Peddapuram | KOOTAMI |
| 5 | | Ananparthy | FIGHT |
| 6 | | Kakinada City | KOOTAMI |
| 7 | | Ramachandrapuram | KOOTAMI |
| 8 | | Mummidivaram | KOOTAMI |
| 9 | | Amalapuram(SC) | KOOTAMI |
| 10 | | Razole | YCP |
| 11 | | Gannavaram(SC) | YCP |
| 12 | | Kothapeta | KOOTAMI |
| 13 | | Mandapeta | KOOTAMI |
| 14 | | Rajanagaram | KOOTAMI |
| 15 | | Rajahmundry city | KOOTAMI |
| 16 | | Rajahmundry Rural | KOOTAMI |
| 17 | | Jaggampeta | KOOTAMI |
| 18 | | TUNI | KOOTAMI |
| 19 | | Rampachodavaram | YCP |

-చాణక్య ముఖేష్

| | | | |
|---|---|---|---|
| 1 | KRISHNA | Kaikaluru | KOOTAMI |
| 2 | | Nuziveedu | FIGHT |
| 3 | | Tiruvuru | YCP |
| 4 | | Gudivada | KOOTAMI |
| 5 | | Gannavaram | KOOTAMI |
| 6 | | Pedana | KOOTAMI |
| 7 | | Machilipatnam | KOOTAMI |
| 8 | | Avanigadda | KOOTAMI |
| 9 | | Pamarru | YCP |
| 10 | | Penamaluru | KOOTAMI |
| 11 | | Vijayawada West | KOOTAMI |
| 12 | | Viajyawada central | KOOTAMI |
| 13 | | Viajyawada East | KOOTAMI |
| 14 | | Mailavaram | KOOTAMI |
| 15 | | Nandigama | KOOTAMI |
| 16 | | Jaggayyapeta | KOOTAMI |

–చాణక్య ముఖేష్

| | | | |
|---|---|---|---|
| 1 | Guntur | Pedakurapaadu | FIGHT |
| 2 | | Taadikonda | KOOTAMI |
| 3 | | Mangalagiri | KOOTAMI |
| 4 | | Ponnuru | KOOTAMI |
| 5 | | Vemuru | KOOTAMI |
| 6 | | Repalle | KOOTAMI |
| 7 | | Tenali | KOOTAMI |
| 8 | | Bapatla | KOOTAMI |
| 9 | | Prathipaadu | YCP |
| 10 | | Guntur West | KOOTAMI |
| 11 | | Guntur East | YCP |
| 12 | | Chilakaluripeta | KOOTAMI |
| 13 | | Narasaroraopeta | YCP |
| 14 | | Sattenapalli | KOOTAMI |
| 15 | | Vinukonda | KOOTAMI |
| 16 | | Gurajaala | KOOTAMI |
| 17 | | Macharla | KOOTAMI |
| 1 | Prakasam | Chirala | FIGHT |
| 2 | | Parchuru | KOOTAMI |
| 3 | | Addanki | KOOTAMI |
| 4 | | Yarragondapalem | YCP |
| 5 | | Markapuram | YCP |
| 6 | | Giddhaluru | YCP |
| 7 | | Kanigiri | KOOTAMI |
| 8 | | Kandukuru | KOOTAMI |
| 9 | | Darshi | KOOTAMI |
| 10 | | Ongole | KOOTAMI |
| 11 | | Kondepi | KOOTAMI |
| 12 | | Santhanuthalapadu | KOOTAMI |

-చాణక్య ముఖేష్

| | | | |
|---|---|---|---|
| 1 | Nellore | Kavali | FIGHT |
| 2 | | Aatmakuru | YCP |
| 3 | | Kovuru | KOOTAMI |
| 4 | | Nellore City | KOOTAMI |
| 5 | | Nellore Rural | KOOTAMI |
| 6 | | Sarvepalli | KOOTAMI |
| 7 | | Guduru | KOOTAMI |
| 8 | | Sullurupeta | YCP |
| 9 | | Venkatagiri | KOOTAMI |
| 10 | | Udayagiri | KOOTAMI |
| 1 | Kadapa | Badwel | YCP |
| 2 | | Rajampeta | YCP |
| 3 | | Kadapa | FIGHT |
| 4 | | Koduru | FIGHT |
| 5 | | Rayachoti | YCP |
| 6 | | Pulivendula | YCP |
| 7 | | Kamalapuram | FIGHT |
| 8 | | Jammalamadugu | FIGHT |
| 9 | | Prodduturu | KOOTAMI |
| 10 | | Maidukuru | KOOTAMI |

-చాణక్య ముఖేష్

| | | | |
|---|---|---|---|
| 1 | Kurnool | Aallagadda | KOOTAMI |
| 2 | | Srisailam | KOOTAMI |
| 3 | | Nandhikotkuru | FIGHT |
| 4 | | Kurnool | KOOTAMI |
| 5 | | Panyam | YCP |
| 6 | | Nandhyal | YCP |
| 7 | | Banaganapalle | KOOTAMI |
| 8 | | Done | FIGHT |
| 9 | | Patthikonda | KOOTAMI |
| 10 | | Kodurumuru | YCP |
| 11 | | Emmiganuru | KOOTAMI |
| 12 | | Mantralayam | YCP |
| 13 | | Adoni | YCP |
| 14 | | Aaluru | YCP |
| 1 | Anantapur | Rayadurgam | KOOTAMI |
| 2 | | Uravakonda | KOOTAMI |
| 3 | | Gunthakal | FIGHT |
| 4 | | Taadipatri | KOOTAMI |
| 5 | | Singamanala | YCP |
| 6 | | Anantapuram | KOOTAMI |
| 7 | | Kalyanadurgam | KOOTAMI |
| 8 | | Raaptaadu | KOOTAMI |
| 9 | | Madakasira | YCP |
| 10 | | Hindupuram | KOOTAMI |
| 11 | | Penugonda | KOOTAMI |
| 12 | | Puttaparthi | YCP |
| 13 | | Dharmavaram | FIGHT |
| 14 | | Kadiri | KOOTAMI |

–చాణక్య ముఖేష్

| | | | |
|---|---|---|---|
| 1 | Chittoor | Thamballapalle | FIGHT |
| 2 | | Pileru | KOOTAMI |
| 3 | | Madanapalle | KOOTAMI |
| 4 | | Punganuru | YCP |
| 5 | | Chandragiri | YCP |
| 6 | | Tirupathi | FIGHT |
| 7 | | Srikalahasthi | KOOTAMI |
| 8 | | Satyavedu | FIGHT |
| 9 | | Nagari | KOOTAMI |
| 10 | | Gangardhara Nellore | YCP |
| 11 | | Chittoor | KOOTAMI |
| 12 | | Puthalapattu | YCP |
| 13 | | Palamaneru | KOOTAMI |
| 14 | | Kuppam | KOOTAMI |

–చాణక్య ముఖేష్